# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

రామసముద్రం, నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, ఒంటిమిట్ట మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**8897594213, 9515583664**



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి

అన్నమయ్య

బుధవారం 16 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి

# ఓర్వలేక అసత్య ఆరోపణలు

**- లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యను ముల మదనమోహన్**



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా,యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తే సహించమని లక్కిరెడ్డిపల్లి మండలం నాయకుడు యనుములను మదనమోహన్ తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యంలో యనమల మదన్మోహన్ మాట్లాడుతూ ఎవరో కంకర తీసుకొనిపోతే అది మంత్రి వారి కుటుంబ సభ్యులపై, ఆరోపణలు చేయడం తగదన్నారు. మంత్రిపై ఆరేపించడం వీరభద్ర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు మా మంత్రి అవసరం లేదు మేము సిద్ధం 2024 ఎన్నికల్లో నువ్వు వైసీపీ నుంచి 11 కోట్లు డబ్బులు తీసుకున్నావని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు మేము సిద్ధం మా నాయకుడు 40 లక్షలు తీసుకున్నాడని నువ్వు ప్రమాణం చేయడానికి సిద్ధమామా సవాల్ ను స్వీకరించు మా నాయకుడు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పైన, మంత్రి కుటుంబం పై అసత్య ఆరోపణలు చేయడం తగదు. మా నాయకుడు నీతి, నిజాయితీ గురించి మీరు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా మీ పనులు మీరు చేసుకుంటూ పోతున్నారు. మా నాయకుడు ఎవ్వరి కాళ్ల పట్టుకుని టికెట్ తెచ్చుకోలేదు. ప్రజా ఆదరణ, సమర్థమంత నాయకుడు కాబట్టే చంద్రబాబు నాయుడు మా నాయకుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. వైసిపికి పంచుకోటగా ఉన్న రాయచోటి ప్రజలు మా నాయకుడికి ఓట్లు వేసి గెలిపించారు. మంత్రి చేపట్టే అభివృద్ధి ని చూసి మిగతా 2లో

## కంకర దొంగలను పట్టుకోకుండా

# ఆర్ఆర్ కుటుంబంపై విమర్శలు చేయడం తగదు

- -మా నాయకుడు ప్రమాణం చేయడానికి సిద్ధం
- - ఆర్ ఆర్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి నీదికాదు
- -కమిషన్ల కక్కుర్తికి పాల్పడుతూ దోచుకుంటున్నది మీరుకాదా
- -మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్:** కంకర దొంగలను పట్టుకుని వారికి బుద్ధి చెప్పాల్సింది పోయి, వారిని వెనకేసుకొస్తు ఆర్ఆర్ కుటుంబాన్ని విమర్శించే స్థాయికి దిగజారడం నీతి మాలిన చర్య అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆర్ ఆర్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మా నాయకుడు ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి 11 కోట్లు తీసుకోలేదని రాయచోటి వీరభద్ర స్వామి గుడిలో మీడియా సమక్షంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాడన్నారు. మిగతా 2లో

# అదుపు తప్పితే...? అంతే సంగతులు...!

## -విద్యార్థుల ప్రాణాలతో చెలగటమడుతున్న ఆటో డ్రైవర్లు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం సోంపల్లి పంచాయతీ రెడ్డివారిపల్లి సమీపంలో త్రి వీలర్ 3ం1 ఆటోలో సుమారు 20 మందిని ఎక్కించుకొన్న వైనం ఆటో వాహన చోదకులు నిబంధనలను తుంగలోకి తొక్కి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న వైనం వీరిని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని కిటకిటలాడుతూ వెళు ్తుడడంతో పలు సంద ర్భాల్లో అదుపుతప్పి ఆటో లు బోల్తాపడి పలువురు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరచూ జరుగు తున్నాయి. ఇప్ప టికైనా రవాణాశాఖ అధికారులు చొరవ చేసుకుని నిబంధ నలకు విరుద్ధంగా వ్యవ హరి స్తున్న వారిపై చట్టప రంగా చర్యలు తీసుకుని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# పాత పనులు - కొత్త బిల్లులు

- -సందట్లో సడేమియా అంటున్న నాయకులు ...
- -అనేక ప్రాంతాలలో నాయకులే కాంట్రాక్టర్లు...
- -బట్టబయలుకానున్న గిమ్మిక్కులు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పాత పనులకు కొత్త బిల్లులు తయారు చేసుకుని ఎంచక్కా నిధులు కాజేసేందుకు కొందరు నాయకుల సిద్ధమయ్యారని జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో వేసిన రోడ్లకు ప్రస్తుతం టిడిపి గవర్నమెంట్‌లో కొత్తగా వేసినట్లు రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయలు కాజేసేందుకు అనేకమంది నాయకులు పక్కా ప్రణాళికతో తమ రాజకీయ మెదడుల కు పదును పెడుతూ ఎంచక్కా దోచుకునేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. అన్నమయ్య జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గాల్లో చక్రం తిప్పే నాయకులే ఇలాంటి పనులను ప్రోత్స హిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాతరోడ్లపై పూతలు వేయడం, కొత్తరోడ్లు వేసినట్లు బిల్లులు పెట్టుకోవడం, ఇలా దోచుకునేందుకు ఎన్ని దారులు ఉన్నాయో అన్ని దారులను కొందరు నాయకులు అన్వేషిస్తున్నట్లు ఆధారాలతోసహా స్పష్టంగా కనిపిస్తోంది. మరి అధికారులు నాయకుల ఒత్తిళ్లతో అవి పాతపనులే అని తెలిసిన బిల్లులు చేస్తున్నడం చూస్తుంటే మరి నాయకుల అధికారులపై ఏ విధంగా అజమాయిషి కొనసాగిస్తున్నారో కచ్చితంగా మిగతా 2లో



## విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న డాక్టర్ రాటకొండ గురుప్రసాద్

### - పుట్టినరోజు వేళ కొనియాడిన ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం రాటకొండ గురుప్రసాద్ పుట్టినరోజుని పురస్కరించుకొని విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్. సేతు,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,సాయి శేఖర్ రెడ్డి,బీవైఎస్ పునీత్ తదితరులు ఆయనను శాలువాలతో సత్కరించి,పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞానాంబిక ఇంటర్మీడియట్,డిగ్రీ కళాశాలల ద్వారా వేలాదిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉజ్వల భవిష్యత్తుకు రాటకొండ గురుప్రసాద్ బాటలు వేస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా రూపొందిస్తున్న గొప్ప సంస్థ జ్ఞానాంబిక అని కితాబునిచ్చారు. ఆ భగవంతుడు రాటకొండ గురు ప్రసాదుకు మరింత సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ తనపై అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు,శ్రేయోభిలాషులు, విద్యార్థులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అందరి ఆదరాభిమానాలు ఇలాగే ఇకమీదట కొనసాగాలని కోరుకున్నారు.

## మసీదులలో బాల్యవివాహాలను అరికట్టండి : ఖాజీ కె.ఎస్.నవాజుద్దీన్

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండల పరిధిలోని మసీదులలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని పీలేరు తహసిల్దారు భీమేశ్వరరావును ప్రభుత్వ మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి ఖాజీగా విధులు నిర్వహిస్తున్న కె.ఎస్. నవాజుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా తాహసిల్దారు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పీలేరు మండలంలోని మసీదులలో నిర్వాహకులు వివాహాలు చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సక్రమమైన ధ్రువపత్రాలు లేకుండా వధూవరులకు వివాహాలు జరపడం వారి భవిష్యత్తుకు అంత మంచిది కాదు అని అన్నారు. గుట్టు చప్పుడు కాకుండా అలా వివాహాలు జరిపించడంవలన వధూవరుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి కుటుంబాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. నిర్ణీత రుసుము కన్నా ఎక్కువగా ఇష్టారాజ్యంగా వధూవరుల నుండి వసూలు చేసుకుని సొంత రసీదు పుస్తకాలతో విచ్చలవిడిగా వివాహాలు జరిపించడం పై ఆవేదన చెందారు. బాల్యవివాహాలను అరికట్టాల్సిన ఐసిడిఎస్ శాఖ వారు కూడా మసీదుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై తగిన ఆదేశాలను తమ సిబ్బంది ద్వారా మసీదు నిర్వాహకులకు తెలియజేస్తామని తహసిల్దారు సానుకూలంగా స్పందించారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ కె ఎస్ నవాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులతో మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి నియమించబడిన ఖాజీ ల ద్వారా ముస్లింలు అధికారికంగా వివాహాలు జరిపించుకోవచ్చునని అన్నారు. ముస్లిం కుటుంబాల వారు వివాహాలు జరిపించుకోవడానికి తమను సంప్రదించాలని కోరారు. ఎవరైనా మసీదులలో ధర్మకర్తగా ఉండి వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.




## పాత పనులు-కొత్త బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)అర్థమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. అభివృద్ధి పనులకోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను పాత పనులను అడ్డం పెట్టుకుని కొత్త బిల్లులు చేసుకుంటున్న వారిపై అతి త్వరలోనే విచారణ ప్రారంభం అయ్యేలా నేటి దినపత్రిక సూర్యలో స్పష్టమైన ఆధారాలతో ప్రజల ముందు అవకతవకలను ఉంచేందుకు రంగం సిద్ధమైంది.

రెండు రోజులలో ఇలా బిల్లులుపొందిన నాయకుల పేర్లు, ప్రాంతాల పేర్లతోసహా ప్రజల ముందు ఉంచి ప్రజల సొమ్మును దోచుకు తినేందుకు సిద్ధమైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలి. మరి ఇప్పటికే మింగేసిన కొందరు నాయకుల ఒత్తిడితో బిల్లులు చేసిన అధికారులు బలవుతారో లేక నాయకులు కాపాడుతారో చూడాలి.

## ఓర్వలేక అసత్యరోపణలు

(మొదటి పేజీ తరువాయి) ఓర్వలేకనే రమేష్ కుమార్ రెడ్డి అసత్య ఆరోపణ చేస్తున్నారు.

మంత్రి పై, మంత్రి కుటుంబం పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదు ఈ కార్యక్రమంలో మాజీ ఏపిఐఐసిసి చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, ఆరీఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, జయరాములు,సిద్ధక వెంకటరామిరెడ్డి, దేవానంద్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, మూగి వెంకటరమణ, సుధీర్, కావలి ఆంజనేయులు, వొట్టికాళ్ల వెంకటరమణ, సయ్యద్ మక్బూద్, మల్లీ, తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంకర దొంగలను పట్టుకోకుండా ఆర్ఆర్ కుటుంబంపై విమర్శలు చేయడం తగదు

(మొదటి పేజీ తరువాయి)మీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి 2019 ఎన్నికల్లో వైసిపి పక్కన ఉంటూ టిడిపికి సపోర్ట్ చేస్తానంటూ మా నాయకుడు రమేష్ రెడ్డి అనుచరుల దగ్గర 40 లక్షల రూపాయలు తీసుకోలేదని ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. మీ నాయకుడును ప్రమాణం చేయమంటే మీరు చేస్తామంటూ ముందుకు రావడం మీ డొల్లతనం బయటపడుతోందన్నారు. నీ స్థాయి మరిచి ఆర్ఆర్ కుటుంబాన్ని విమర్శించడం తగదని సూటిగా హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటైన 10 నెలల్లోనే మీ గ్రాఫ్ 30 శాతానికి పడిపోయిందని అధికారం ఎవరికి శాశ్వతం కాదనే విషయాన్ని మీరు గుర్తుతెరిగి మాట్లాడాలని అన్నారు. మీవెనకాల ఉన్న ప్రస్తుత తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా 40 ఏళ్లుగా మా ఆర్ఆర్ కుటుంబం వెంట ఉండిన వారేనని, రేపటి రోజున నీ అధికారం కోల్పోయిన మరుసటి రోజునే అక్కడున్న వారంతా ఇక్కడికి వచ్చే వారేనని నువ్వు గుర్తుంచుకోవాలి అని అన్నారు. నియోజక వర్గంలో ఎక్కడకూడా అభివృద్ధి జరగడంలేదని అన్ని పనుల్లో కక్కుర్తికి పాల్పడుతూ కమిషన్ల కోసం బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని మీ జేబులు నింపుకుంటున్న విషయం నియోజకవర్గ ప్రజలు అందరూ గమనిస్తూ ఉన్నారన్నారు. దివంగత మాజీ మంత్రివర్యులు ఆర్ రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, వారి కుమారులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆర్ రమేష్కుమార్ రెడ్డి హయాం లోనే రాయచోటి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెంది ప్రస్తుతం రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న విషయం మీరు గుర్తుంచుకోవాలన్నారు. అప్పట్లో వెలుగల్లు ప్రాజెక్టుకు పునాది రాయి వేసి అక్కడ ప్రాజెక్టును ఏర్పాటుచేస్తే ఈ ప్రాంత ప్రజలు కరువు నుండి బయటపడతారనే సంకల్పంతోనే ప్రాజెక్టును ఆ రెండు కుటుంబాల వారు దివంగత ముఖ్యమంత్రి వైయస్ హయాంలో పూర్తిచేసి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు,సాగునీరు అందించిన ఘనత వారికే దక్కుతుందన్నారు.

అనంతరం మాజీ ఎంపీపీ రెడ్డయ్య మాట్లాడుతూ నీ అనుచర వర్గం నీ దగ్గర చెప్పిన తప్పుడు మాటలు విని మా ఇంటి పై దౌర్జన్యానికి పాల్పడి మాపై దాడిచేసి మా ఇంట్లో ఆడవాళ్ళు అని కూడా చూడకుండా దాడి చేయించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి వెంట ఉంటూ ఊరూరా ఆస్తులు సంపాదించుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్న చంద్రశేఖర్ రెడ్డి నా గురించి రమేష్ రెడ్డి గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ మాట్లాడుతూ కంకర దొంగలించిన మంత్రి అనుచరులపై పోలీసులు కేసులు బనాయించాల్సింది పోయి, కనీసం కేసు కూడా పెట్టకుండా అక్కడున్న టిప్పర్లను జెసిబిలను పంపించి వేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ చొరవచూపి కంకర దొంగతనానికి పాల్పడిన వారిపై కేసులు నమోదుచేసి, చట్టం ఎవరి చుట్టంకాదని చట్టపరిధిలో అధికారం ఉన్నా, లేకున్నా అందరూ సమానమే అనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాజీ మండల అధ్యక్షుడు అంబాబత్తిన రెడ్డెయ్యా, ఉపాధ్యక్షుడు సిద్ధక రామచంద్రా రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, చంద్రాయుడు, గడ్డం ప్రభాకర్ రెడ్డి, కేశవయ్య, మాజీ మండలాధ్యక్షుడు వీరవల్లి వెంకట రమణ ఎంపీటీసీ రమణమ్మ, మూగి శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రాజేంద్రనాథ్ రెడ్డి, వైఎస్సార్సీపీ యూత్ నాయకులు కాలాడి వినయ్ కుమార్ రెడ్డి,మైనార్టీ నాయకులు చాన్ భాషా, జాకీర్, సీఎం బాషా, ఖాజా,టెంకాయల బాషా, అన్వర్, బాబ్జాన్, నవాజ్, గౌస్ పీర్,మాజీ సర్పంచ్ లు భువనేశ్వర్ రెడ్డి, సుబ్బరాజు,దుర్గయ్య, పీలం నాగేంద్ర, రెడ్డెన్న, ఉపసర్పంచ్లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి,వైఎస్ఆర్సీపీ నాయకులు రాఘవేంద్రరావు రవిరెడ్డి, సెల్వరాజ్, వరుణ్ కుమార్, రాఘవ రెడ్డి, మార్ల రావిరెడ్డి, వెంకట్రామరాజు, కాలడి నాగిరెడ్డి,, నారద, లక్ష్మిరెడ్డి, నాగిరెడ్డి, నాగిరెడ్డి, రెడ్డి శేఖర్, రాఘవ రెడ్డి, ఓబులేసు, పెద్ద ఓబులేసు , రొండ చలపతి ,వెంకటరమణ,గంగయ్య, ఉన్నారు.

## నాడు రాక్షసం నేడు రాజసం

**పీలేరు మేజర్ న్యూస్:** గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న పాలనలో రాక్షసం అని ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న పాలన రాజసం అని అందరూ వేనోళ్ళ కొనియాడుతున్నారు. 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పిదాల వల్ల ఎనిమిది నెలలకు మునుపు జరిగిన అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికలలో 175 సీట్లకు గాను 11 సీట్లు ,25 ఎంపీ సీట్లు గాను 4 సీట్లు మాత్రమే వచ్చాయి. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే అమరావతిలో ఉన్న ప్రజావేదికను పడగొట్టారు ఒకే రాజధానిగా ఉన్న రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి విశాఖపట్నం కర్నూలు అమరావతి అన్నారు. 25 మందికి మంత్రి పదవులు ఇచ్చారు. ఐదు మందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు వారిపై అజ్మయిషి లేనందున బరితెగించి అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు. వారే కాకుండా ప్రతిమండలంలోనూ ఆ పార్టీ నాయకులు విచ్చలవిడిగా భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా, టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. అనేకమందిని అనవసరంగా జైలుకు పంపారు. చివరకు చంద్రబాబు నాయుడుపైనే కేసులు పెట్టి21 రోజులు జైలుకు పంపారు. నగిరి ఎమ్మెల్యే , మంత్రి అయినా ఆర్కే రోజా మిఠాయిలు పంచి పెట్టారు. తంబళ్లపల్లి కి చెందిన జడ్జి రామకృష్ణపై అక్రమ కేసులు పెట్టారు. ఒక ప్రభుత్వ డాక్టర్ను నడిరోడ్డుపై ఈడ్చి కొట్టారు. కడకు ఆయన మతిస్థిమితం లేకుండా కొద్ది రోజులు తర్వాత మృతి చెందారు. విశాఖలోని ఋషికొండను బోడికొండ చేశారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తే అడ్డుకున్నారు. ఇవివారు ఐదు సంవత్సరాల పాలనలో చేసిన దురాక్రమాలు ఐదు శాతం మాత్రమే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సూపర్ సిక్స్లు గ్యారెంటీలపై దృష్టి పెట్టారు. రెండు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్ ఇచ్చారు. త్వరలో జిల్లాల పరిధిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారు. ఈనెల ఆఖరులోగా నిరుద్యోగ ఉపాధ్యాయులకు డీఎస్సీ నిర్వహించనున్నారు. అమరావతి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి వాటిని పున:నిర్మించడానికి ప్రధానమంత్రి మోదీని ఆహ్వానించనున్నారు. పోలవరం ప్రాజెక్టులు పనులు ప్రారంభమయ్యాయి కేంద్ర ప్రభుత్వం నుండి లక్షల కోట్ల రూపాయలు తీసుకువచ్చి గతంలో చేసిన అప్పులన్నీ తీర్చుతున్నారు. మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు చేసి పారిశ్రామికవేతలను ఆహ్వానించారు. రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే చేయిస్తున్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. మంత్రుల శాసనసభ్యుల పనితీరుపై పర్యవేక్షిస్తున్నారు. తనను జైలుకు పంపిన వారిని కూడా క్షమించి ఆయన ఉదారతను చాటుకున్నారు. నిరుద్యోగులకు ఉపాధికై కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయలు సబ్సిడీ రుణాలను చేయనున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి జాతీయ రహదారి నిర్మాణాలకు నిధులను మంజూరు చేయించారు. నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఎదగాలని ఎన్నో నూతన పథకాలను ప్రవేశపెట్టారు. పిఫోర్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. వచ్చే ఐదు ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు స్వర్ణ యుగాన్ని చూడనున్నారు.

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




**నియంత్రణ - సమన్వయ వ్యవస్థ**

**1.** ఆమ్నిస్ సెల్యులాడ్ సెల్యులే అనగా
1. ప్రతి కణం విభజన చెందుతుంది.
2. ప్రతి కణం పిల్ల కణాలను ఏర్పరుస్తుంది.
3. ప్రతికణం అంతకు ముందున్న కణం నుండి ఏర్పడుతుంది.
4. ప్రతికణం తరువాతి తరం కణాలను మరియు సంఖ్యను నిర్ణయిస్తుంది.

**2. ఒక జాతి జీవులలోని క్రోమోజోమ్‌లు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్ధిష్టంగా, ఒకే విధంగా ఉండుటకు తోడ్పడే కణవిభజన రకం?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమ విభజన, క్షయకరణ విభజన
4. యస్-దశ

**3. ఏ రకమయిన కణ విభజనలో కణం ఎన్నిసార్లు విభజన చెందినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. సమవిభజన, క్షయకరణ విభజన
4. క్షయకరణ విభజన-1

**4. కణచక్రంలోని దశలు వరుసగా ?**
1. $M \rightarrow G_1 \rightarrow S \rightarrow G_2$
2. $G_1 \rightarrow G_2 \rightarrow M \rightarrow S$
3. $S \rightarrow M \rightarrow G_1 \rightarrow G_2$
4. $G_1 \rightarrow S \rightarrow G_2 \rightarrow M$

**5. మైటస్ అనగా?**
1. రంగురంగుల నిర్మాణాలు
2. సన్నని దారాలు
3. దళసరి దారాలు
4. కడ్డీ వంటి నిర్మాణాలు

**6. క్రింది వాటిలో విభజన చెందని కణాలు ?**
ఎ. గుండె కణాలు　　బి. రక్తకణాలు
సి. ఎముక మజ్జ కణాలు
డి. మెదడు కణాలు
1. ఎ,బి,సి　　2. ఎ,బి,డి
3. ఎ,డి　　4. ఎ,సి,డి

**7. కణచక్రంలో ఎమ్ దశకు, యస్ దశకు మధ్య ఉన్న దశ?**
1. $G_1$　　2. $G_2$
3. $G_1, G_2$　　4. $G_0$

**8. సరైన వాటితో జతపరుచుము.**
1. థియోడార్ బావెరి　　ఎ. ఒక జాతి జీవులలోని క్రోమోజోములు సంఖ్య ఎన్ని తరాలు మారినా నిర్ధిష్టంగా ఒకే విధంగా ఉంటుంది.
2. ఆగస్ట్ వీస్‌మాన్　　బి. కణవిభజన సమయంలో కణ కేంద్రకంలో దారపుపోగుల వంటి నిర్మాణాలు నిలువుగా చీలుతాయి.
3. విల్ హెల్మ్ లేక్స్　　సి. ప్రతి క్రోమోజోమ్ అనువంశికతకు కారణమైన జన్యువులను కలిగి ఉంటుంది.
4. వల్టర్ ఫ్లెమింగ్　　డి. క్షయకరణ విభజనకు సంబంధించిన సమాచారాన్ని నిర్ధారించారు.
1. డి,సి,బి,ఎ　　2. డి,సి,ఎ,బి
3. డి,ఎ,సి,బి　　4. డి,బి,సి,ఎ

**9. కణవిభజనకు అవసరమయ్యే వివిధ పదార్థాల ఉత్పత్తి జరిగే దశ?**
1. ప్రథమ దశ　　2. మధ్యదశ
3. అంత్యదశ　　4. అంతర్దశ

**10. కణవిభజన మొక్క ఏ దశలో సాధారణ సూక్ష్మదర్శిని క్రింద కనిపించని క్రోమోజోమ్‌లను గుర్తించారు?**
1. ప్రథమదశ　　2. చలనదశ
3. అంత్యదశ　　4. అంతర్దశ

## Types of Cell Division




**11.** ఒక కణం ఐదుసార్లు సమవిభజన చెందితే ఎన్ని పిల్ల కణాలు ఏర్పడుతాయి?
1. 10　　2. 20
3. 16　　4. 32

**12. కణవిభజనలోని దశలు సరైన క్రమములో గుర్తించుము.**
ఎ. అంత్యదశ　　బి. చలనదశ
సి. మధ్యదశ　　డి. ప్రథమదశ
ఇ. అంతర్దశ　　ఎఫ్. సైటోకైనసిస్
1. డి,సి,బి,ఎ,ఇ,ఎఫ్
2. డి,బి,సి,ఎ,ఇ,ఎఫ్
3. ఇ,డి,సి,బి,ఎఫ్,ఎ
4. ఇ,డి,సి,బి,ఎ,ఎఫ్

13. సరైన వాటితో జతపరుచుము.
1. అనువంశిక సూత్రాల పునఃపరిశీలన　　ఎ. రాబర్ట్ రెమెక్
2. ఆమ్నిస్ సెల్యులాడ్ సెల్యులే సిద్ధాంత ప్రతిపాదన　　బి. ఆగస్ట్ వీస్‌మన్
3. పిండకణాలపై పరిశోధన　　సి. గ్రెగర్ మెండల్
4. ఎన్నిసార్లు కణవిభజన జరిగినప్పటికీ క్రోమోజోమ్‌ల సంఖ్య స్థిరంగా ఉంటుంది.　　డి. విర్చోవ్
1. బి,డి,ఎ,సి　　2. బి,ఎ,డి,సి
3. సి,డి,ఎ,బి　　4. సి,డి,బి,ఎ

**14.** శుక్రకణాల నాశినులు (స్పెర్మిసైడ్స్)ను ఎవరు ఉపయోగిస్తారు?
1. పురుషులు　　2. స్త్రీలు
3. పురుషులు, స్త్రీలు　　4. వృద్ధులు

**15.** ART ను విస్తరించుము.
1. యాంటీ రివర్స్ వైరస్ థిరపీ
2. యాంటీ రివర్స్ వైరస్ టెక్నిక్
3. యాంటీ రెట్రోవైరల్ టెక్నిక్
4. యాంటి రెట్రోవైరల్ థెరపీ

**16.** క్రింది వాటిలో ఏ సాధనాలు గర్భనిరోధకంగాను మరియు లైంగిక అంటువ్యాధుల నివారకంగాను పనిచేస్తాయి?
ఎ. కండోమ్　　బి. కాపర్-టి
సి. సి-లూప్　　డి. డయాఫ్రం
1. ఎ,సి　　2. ఎ,బి
3. బి,సి　　4. ఎ,డి

**17.** S T D ను విస్తరించుము?
1. సీజనల్లీ ట్రాన్సిమిటెడ్ డిసీజెస్ ( Seasonally Transmited Diseases)
2. సీజనల్లీ టఫ్ డిసీజెస్ ( Seasonally Tough Diseases)
3. సెక్స్యువల్లీ సివియర్ డిసీజెస్ ( Sexually Severe Diseases)
4. సెక్స్యువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజెస్ ( Sexually Transmitted Diseases)

**18.** గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ జీవులు
1. వైరస్　　2. బాక్టీరియా
3. శిలీంద్రాలు　　4. ప్రోటోజోవా

**19.** పిండకోశం కలిగి ఉండునది?
1. 7 కేంద్రకాలు, 7 కణాలు
2. కేంద్రకాలు, 8 కణాలు
3. 8 కణాలు, 7 కేంద్రకాలు
4. 8 కేంద్రకాలు, 7 కణాలు

**20.** ASHA ని విస్తరించుము?
1. Accredited Social Health Activist
2. Accredited Social Healthy Activity
3. Accredited Social Hormone Activity
4. Accredited Society Health Activist

**21.** పుష్పంలోని పిండకోశంలో ఉండే కణాలు?
1. స్థూల సిద్ధబీజకణాలు
2. సూక్ష్మ సిద్ధబీజకణాలు
3. స్థూల, సూక్ష్మ సిద్ధబీజకణాలు
4. పురుషబీజ కణాలు

**22.** నాభిరజ్జువును ఏర్పరిచేది?
1. పరాయువు, ఉల్బపు ముడతలు
2. సోనసంచి, ఉల్బపు ముడతలు
3. పరాయువు, అళిందం ముడతలు
4. సోనసంచి, పరాయి ముడతలు

**23.** ఎండోమెట్రియం అను పొర ఉండే చోటు?
1. ఫెలోపియన్ నాళం　　2. స్త్రీ బీజ కోశం
3. గర్భాశయం　　4. యోని

**24.** శుక్రకణాలు తాత్కాలికంగా నిల్వ ఉండే చోటు?
1. స్ఖలన నాళం　　2. శుక్రనాళిక
3. శుక్రోత్పాదక నాళిక　　4. ఎపిడిడమిస్

**25.** పిండకణాలు, తల్లికణాలు కలిసి ఏర్పరిచేవి?
1. నాభిరజ్జువు　　2. పరాయువు
3. అళిందము　　4. జరాయువు

**26.** స్ఖలననాళమును ఏర్పరిచేది?
1. శుక్రనాళిక, శుక్ర గ్రాహిక
2. శుక్రనాళిక, శుక్రవాహిక
3. శుక్రవాహిక, శుక్రగ్రాహిక
4. శుక్రనాళిక, ఎపిడిడమిస్

**27** ట్యూబెక్టమీలో కత్తిరించే భాగం?
1. అండకోశం　　2. గర్భాశయం
3. అండవాహిక　　4. అండగ్రాహిక

**28.** ఈ గ్రంథుల స్రావం ప్రసేకపు గోడలలోని ఆమ్లత్వాన్ని తటస్థీకరించడానికి, శుక్రకణాలు తేలికా జారీ అవడానికి అవసరమయ్యే నునుపు ద్రవాన్ని కలుగజేస్తాయి?
1. శుక్రగ్రాహికలు
2. పౌరుషగ్రంథి
3. కౌపర్ గ్రంథులు
4. పౌరుషగ్రంథి, కాపర్ గ్రంథి

**29.** వేసక్టమీలో కత్తిరించే భాగం?
1. శుక్రనాళిక　　2. ఎపిడిడమిస్
3. శుక్రగ్రాహిక　　4. శుక్రవాహిక

**30.** మొక్కల్లో ప్రథమ, ద్వితీయ ఫలదీకరణం వలన ఏర్పడేవి వరుసగా?
1. అంకురచ్ఛదవ, సంయుక్తబీజం
2. విత్తనం, అంకుచ్ఛదం
3. సంయుక్తబీజం, అంకురచ్ఛదం
4. అండము, అంకురచ్ఛదం

**జవాబులు :**
1)4, 2)1, 3)4, 4)3, 5)4, 6)4, 7)4, 8)4, 9)1, 10)4, 11)2, 12)2, 13)4, 14)3, 15)3, 16)2, 17)4, 18)1, 19)4, 20)1, 21)1, 22)4, 23)3, 24)2, 25)1, 26)4, 27)3, 28)2, 29)3, 30)2



D.SaiSree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# ముస్లిం సమాజానికి అండగా మాజీ సీఎం వైఎస్ జగన్,వైఎస్సార్సీపీ

– వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ సుప్రీంకు వెళ్లడం శుభపరిణామం – స్వాగతించిన వైకాపా మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ముస్లింల మనోభావాలను గుర్తించి వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం శుభ పరిణామమని మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మెజారిటీ ప్రజలు వ్యతిరేకిస్తున్నా వక్ఫ్ చట్ట సవరణ బిల్లు అమలును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం ముస్లింలను దెబ్బతీయాలనే కుట్రతోనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపిం చారు.సరైన సమయంలో సరైన విధంగా స్పందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోని సుమారు 25 కోట్ల మంది ముస్లింల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు ఆశ్రయిం చడం జరిగిందన్నారు.వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా వైసీపీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంలో ముఖ్యంగా ఈ చట్టంలోని సవరణలు మైనార్టీలకు వ్యతిరేకంగా ఉన్నాయని,తక్షణమే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని వైసీపీ తన పిటిషన్‌లో పేర్కొన్నట్లు వివరించారు.పార్లమెంటులో కూడా వైసీపీ ఈ బిల్లును వ్యతిరేకించిందనే విషయం ప్రజలు గుర్తించాలని,వైసీపీ ఎప్పుడూ మైనార్టీలకు అండగా ఉంటుందని ఇటీవల వైసీపీ అధినేత జగన్మోహన్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన వక్ఫ్ సవరణ చట్టంలోని కొన్ని అంశాలు వివాదా స్పదంగా మారయని,ముఖ్యంగా,వక్ఫ్ ఆస్తుల సర్వే బాధ్యతను జిల్లా కలెక్టర్‌కు అప్పగించడం,వక్ఫ్ బోర్డులలో నామినేటెడ్ సభ్యుల నియామకం,బోర్డు నిర్వహణలో ప్రభుత్వ జోక్యం పెరగడం వంటి నిబంధనలపై ముస్లింలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.ఈ చట్టానికి వ్యతిరేకంగా ఇప్పటికే కేరళ,తమిళనాడు, కర్ణాటక,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ముస్లిం సంఘాలు నిరసనలు వ్యక్తం చేయడం జరుగుతోందన్నారు.ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం,జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం ముస్లింలు స్వాగతిస్తున్నారని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూలతోటలో రకరకాల పూలుపూస్తాయి,పూలు అన్ని ఒక్కటేననే సత్యాన్ని గ్రహించండని హితవు పలికారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల మధ్య ఈ విభేదాలు ఎందుకు అని ప్రశ్నిం చారుఈ సమావేశంలో కౌన్సిలర్ బి.ఏ.ఖాజా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫిక్ అహ్మద్,సలీం,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపీసీలో 982 మార్కులతో మెరిసిన విద్యార్థిని సైదా మరియమ్

– అభినందించిన శ్రీసాయి చైతన్య కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మదనపల్లి పట్టణంలోని శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని సైదా మరియమ్ ద్వితీయ సంవత్సరం బైపిసిలో 1000 మార్కులకుగాను 982 మార్కులు సాధించి సత్తాచాటింది.అయితే ఫలితాలు వెలువడిన రోజున సదరు విద్యార్థిని అందుబాటులో లేకపోవడంతో కళాశాల చైర్మన్ నిర్మల్ కుమార్ రెడ్డి మంగళవారం సదరు విద్యార్థిని,వారి తల్లిదండ్రులతో కలిసి కళాశాల ప్రాంగణంలో కేక్ కట్ చేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బైపీసీలో 982 మార్కులు సాధించి మరియమ్ కళాశాల ప్రతిష్టను పెంచిందని హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో విద్యార్థిని సైదా మరియమ్ మరింత బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థిని సైదా మరియమ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం,కళాశాల యాజమాన్యం,అధ్యాపకుల ప్రోత్సాహంతోనే అత్యుత్తమ మార్కులు సాధించడం జరిగిందన్నారు.అదేవిధంగా తనతోపాటు అన్ని గ్రూపులలో ఉత్తమ మార్కులు సాధించిన సహచర విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్ రెడ్డి,డీన్ పురుషోత్తం,అకాడమిక్ ఇంచార్జ్ శంకర్ యాదవ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల,నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యత

– నూతన డిఎస్పి మహేంద్ర స్పష్టం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతా మని,శాంతి భద్రతల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మదనపల్లి నూతన డీయస్పీ ఎస్.మహేంద్ర స్పష్టం చేశారు.శనివారం ఉదయం మదనపల్లి డీయస్పీగా మహేంద్ర బాధ్యతలు స్వీకరిం చడం జరిగింది.గతంలో ఇక్కడ పనిచేస్తున్న డీయస్పీ దర్బార్ కొండయ్య నాయుడు సీఐడీకి బదిలీ అయిన సంగతి పాఠకులకు తెలిసిందే.కాగా ఆయన స్థానంలో విజ యవాడ నుంచి వచ్చిన నూతన డిఎస్పి ఎస్.మహేంద్ర బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్బంగా ది మదనపల్లె ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కలకడ వేణు గోపాల్,అధ్యక్షులు నక్కింటి రవీంద్ర ఆధ్వర్యంలోని పాత్రికేయ బృందం డీయస్పీ మహేంద్రను మర్యాద పూర్వకంగా కలసి,పూల మొక్కను అందించి శుభాభి నందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డీయస్పీ మహేంద్ర మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడమే కాకుండా శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్టైలైన్ శ్రీనివాసరావు,10 టీవీ లక్ష్మీపతి, తరణం శ్రీనివాస రెడ్డి,న్యూస్ నౌ నిఖిల్ సాయి కృష్ణ,ఆంధ్రనాడు హరిబాబు,ఎన్ 95 మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మిట్స్ కళాశాలలో ట్రెండ్స్ ఇన్ ఏఐ అండ్ రోబోటిక్స్ అంశంపై వర్క్‌షాప్

– రిసోర్స్ పర్సన్‌గా హాజరైన సీఏఐఆర్ శాస్త్రవేత్త డి.శ్రీనివాసులు రెడ్డి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగం వారు ఐఈఈఈ ఆర్.ఏ.ఎస్) స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ అంశంపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని డిఆర్డిఓలో గల సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ (సీఏఐఆర్) శాస్త్రవేత్త డి.శ్రీనివాసులు రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోలకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు,వాటి సేవలను ఆర్మీలో వినియోగించుకునేందుకు అవసరమైన సరికొత్త కృత్రిమ మేధస్సుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేసి అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.జాతీయ అభివృద్ధి,భద్రత మరియు పారిశ్రామిక ఆటోమేషన్ కోసం రోబోటిక్స్ తో కృత్రిమ మేధస్సును అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆవిష్కరణ,పరిశోధన మరియు ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ ద్వారా భారతదేశ సాంకేతిక పురోగతికి తోడ్పడాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు.జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జీఏఐ) వాడకం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని,కానీ సాంకేతికత అభివృద్ధి చెందుతూ మరియు మెరుగుపడుతున్న కొద్దీ దాని ప్రభావం పెరిగే అవకాశం ఉందన్నారు.భారత ప్రభుత్వానికి (జి.ఏ.ఐ)కి సంబంధిం చిన సాంకేతికతల ఆవిర్భావం మరియు విద్య,తయారీ,ఆరోగ్య సంరక్షణ,ఆర్థికంఇతర రంగాలలో వాటి వేగవంతమైన విస్తరణ గురించి ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులు, అధ్యాపకులు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం,కో–ఆర్డినేటర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కె బుడుగుంట పల్లెలో ఘనంగా రాములవారి ఊరేగింపు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని కే బుడుగుంట పల్లెలో రాములవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ఉప సర్పంచ్ యజ్ఞం చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ బీసీ నాయకులు బత్తిన గంగన్న యాదవ్, శివారెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి విగ్రహాలను వీధి వీధి తిప్పుతూ స్వామివారి ప్రసాదాలను గ్రామస్తులకు పంచిపెట్టారు. ముఖ్యంగా గ్రామోత్సవాన్ని ఏర్పాటు చేయడంలో పెద్దలు ఎంతో ఘనంగా నిర్వహించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలతోనే గ్రామాల అభివృద్ధి



**గాలివీడు,మేజర్ న్యూస్ :** మౌలిక సదుపాయాల కల్పనతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళ వారం ప్యారం పల్లి, గోపనపల్లి పంచాయతీ లలో పర్యటించారు. అనంతరం మాజీ మండల ఉపాధ్యక్షుడు గీదరా ఈశ్వర్ రెడ్డి స్వగృహంలో విలేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టిడిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు మూడు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరలో మరో రెండు కోట్ల రూపాయలతో మరిన్ని రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి సమస్యను నివారించడానికి అన్ని గ్రామపంచాయతీలలో 200 పైన త్రాగినీటి బోర్లు వేయించామని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య లేకుండా దరఖాస్తు చేసుకున్న చాలామందికి ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు పట్టణాలలో క్రిటికల్ కేర్ మంజూరు అయితే అందులో ఒకటి రాయచోటికి కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ ఎడాది నూతనంగా మామిడిచెట్లకురైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం ను చెల్లించడం జరిగిందని కావున ప్రభుత్వ నాంస్ ప్రకారం మామిడి తోటలు దిగుబడి దెబ్బతింటే వాటికి ఇన్సూరెన్స్ వర్తించడానికి సంబంధిత మంత్రితో మాట్లాడడం జరు గుతుందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, పొట్లిజగన్నాథ్ రెడ్డి, భద్రప్ప నాయుడు, మాజీ ఎంపీటీసీ రెడ్డి ప్రసాద్‌రెడ్డి,టిడిపి నాయకులువెంకట శి వారెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,ధర్మారెడ్డి,వీర రాఘవులు, రెడ్డప్ప రెడ్డి, మహబూబ్ బాషా, నాగేశ్వర రావు,లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత సమరస్యాన్ని దెబ్బ తీయడానికే వక్ఫ్ సవరణ బిల్లు

- రాజకీయ లబ్ధి కోసమే మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** హిందు,ముస్లింలు,క్రిస్టియన్లు అన్నదమ్ముల్లా కలసి ఉంటేనే దేశ పురోభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా పిలుపు నిచ్చారు.మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశంలోని హిందు,ముస్లింల మధ్య మతసామరస్యాన్ని దెబ్బతీయడం కోసమే వక్ఫ్ బిల్లుకు సవరణ చేయడం జరిగిందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు వారి భవిష్యత్తు కోసం హిందూ,ముస్లిమ్స్ మధ్య వివాదాలకు ఆజ్యం పోస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా భారతీయులంతా అన్న దమ్ముల్లా కలిసి మెలసి ఉండాలని పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన తర్వాత కులం పేరున ప్రజలను విభజించడం సమం జసం కాదని ఇలాంటి వాటిని ప్రజలు ఎవరు ప్రోత్సహిం చవద్దన్నారు.ఇదే పరంపర కొనసాగితే దేశంలోని అన్ని కులాలకు వర్తించే ప్రమాదం లేకపోలేదన్నారు.దేశంలో ముస్లిమ్స్ కూడ భారతీ యులేనని గుర్తు చేశారు.దశాబ్దాలుగా అందరం మతసామరస్యంతో కలిసిమెలసి సోదరభావంతో ఐకమత్యాన్ని చాటుకొంటున్నా మన్నారు. ఇలాంటిపరిస్థితుల్లోతిరిగికులాలమధ్యమతాలమధ్య చిచ్చు రాజేయ డాన్ని తీవ్రంగా ఖండించారు.కుల రాజకీయాలకు స్వస్తి పలికి,ప్రజల మధ్య సోదర భావం,మతసామరస్యాన్ని పెంపొందించే ప్రయత్నం చేయాలని కోరారు.ఇందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

# మాజీ సైనికుల శ్రేయస్సుకు శ్రీనివాసులు నాయుడు సేవలు అమోఘం

- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ సైనికుల సంక్షేమానికి కంచెర్ల శ్రీనివాసులు నాయుడు అలుపెరగని కృషి చేస్తున్నారని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబునిచ్చారు.మంగళవారం మాజీ సైనికుల సంఘం మదనపల్లి డివిజన్ అధ్యక్షుడు కంచెర్ల శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకులను పసుపులేటి చలపతి కేఎంఆర్ కాంప్లెక్స్ నందు తన కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువ పూలమాలతో సత్కరించిపుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పసుపు లేటి చలపతి మాట్లాడుతూ ఓ సైనికుడిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని,పదవీ విరమణ అనంతరం మాజీ సైనికుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారన్నారు. అంతేకాకుండా సమాజసేవ కార్యక్రమా ల్లోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారని,రామాచార్లపల్లి వద్ద హిందూ స్మశానవాటికఅభివృద్ధికి ఆయనచూపుతున్నచొరవేఎందుకు నిదర్శన మని కొనియాడారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో కంచెర్ల శ్రీనివాసులు నాయుడుఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోయపాటి మురళి నాయుడు, బీవైఎస్ పునీత్, మ యూరి, సాయిశేఖర్ రెడ్డి,నిరంజన్, హరి,చిరంజీవి, ఆది,కిశోర్, దేవేష్,వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీ మహేంద్రని కలిసిన భాజపా నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇటీవల మదనపల్లె నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.మహేంద్రని బిజెపి నాయకులు మంగళవారం అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు.అసెంబ్లీ కో-కన్వీనర్ మధుసూదన్ రావు,పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ కుమార్,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొజ్జప్ప,భువనేశ్వరి సత్య,శ్రీకాంత్ తదితరులు డీఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా భగవాన్ మాట్లాడుతూ నూతన డీఎస్పి మహేంద్ర ఎంతో సమర్ధవంతమైన అధికారి అని,శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు ఆయన కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నూతన డిఎస్పి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణానికి మదనపల్లి పట్టణం ప్రసిద్ధిగాంచిం దని,అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలుతీసుకుంటామన్నారు.పట్టణంలో శాం తిభద్రతల పరిరక్షణకు అన్ని పార్టీల నాయ కులు సహకరించాలని ఆయన కోరారు.

# అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం వారోత్సవాల సందర్భముగా 15వ తేది రెండవ రోజు ములకలచెరువు ఫైర్ ఆఫీస్ నుండి బస్ స్టేషన్,రైల్వేస్టేషన్ ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రయాణికులకు కరపత్రములు పంపిణి చేసి అగ్నిప్రమాదము సంబవి ంచినప్పుడు ప్రజలకు ఏ విధంగా ఆర్పి వే యాలో, అగ్ని ప్రమాదములు సంభవిం చకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదము సంభవించినచో 08582 -294455 లేదా 9963736976 నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా కేంద్రాధికారి ఏం. నరసింహులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా బి సుదర్శన్ శర్మ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే వేలూరు నగరంలో అంబికా బ్యాలెన్స్ నందు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్యనూతనకార్యవర్గాన్ని ఎన్నుకోవ డం జరిగినట్లు బండాత్మకూరు సుదర్శన్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్‌ద్వారామాట్లాడుతూఆంధ్రప్రదేశ్ బ్రాహ్మ ణ సేవా సంఘ సమాఖ్య సలహా సంఘం, క్రమశిక్షణసంఘం రాష్ట్ర డైరెక్టర్గా ఆ సంఘం అధ్యక్షులుసతీష్‌శర్మతనకుఅవకాశం కల్పించి నట్లు ఆయన తెలిపారు. సంఘ చైర్మన్ దుర్గాప్రసాద్‌అధ్యక్షతనజరిగిన ఈ కార్యక్ర మంలోతనకుక్రమశిక్షణడైరెక్టర్‌గా నియమిం చినట్లు ఆయన తెలిపారు. తనకు అవకాశం కల్పించిన బ్రాహ్మణ సేవా సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు సుదర్శన్ శర్మ తెలిపారు.

# మాధవరం -1లో నాకాబంది

– ఎస్సై మహమ్మద్ రఫీ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మాధవరం,1 గ్రామంలో మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మాధవరం,1 గ్రామంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో ఒంటిమిట్ట సర్కిల్ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం పై ప్రజలకు తెలియజేశారు ఈ సందర్భంగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వరుస చోరీలు నియంత్రణ నివారణకొరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించి ప్రతి గృహము తనిఖీలు చేపట్టి గృహ నివాసుల ఆధార్ రేషన్, డోర్ నెంబర్లు గుర్తించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని అనుమానితులు ఎవరైనా గ్రామంలో ఉంటే సమాచారం తెలపాలని గృహనివాసులు తన ఇంటికి తాళాలు వేసి వెళ్లేటప్పుడు సమాచారం తెలపాలని ద్విచక్ర వాహన దారుడు ఎవరైనా గ్రామంలో కొత్త వ్యక్తి వాహనానికి నెంబర్ లేకుండా సందర్శిస్తే పోలీసులకు సమాచారం తెలపాలని అన్నారు ప్రతి ఒక్కరూ గ్రామంలో బాధ్యత వహించి చోరీలు అరికట్టేందుకు సహకరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ ఎస్ఐ మహమ్మద్ రఫీ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎస్సి కార్పోరేషన్ రుణాలకు అప్లై చేసుకోండి

**కలికిరి మేజర్ న్యూస్ :** ఎస్సి కార్పోరేషన్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో భానుమూర్తి రావు తెలిపారు. బీపీఎల్ పరిధిలో గల 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారు అర్హులని పేర్కొన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో మంగళవారం నుంచి మే 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుని, సంబందిత పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

# నేడు రాజంపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట నార్త్ సెక్షన్ మరియు సౌత్ సెక్షన్ పరిధిలో నేడు నూనెవారిపల్లి ఫీడర్ కింద విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం చేయడం జరుగుతుంది. అందువల్ల నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,ఈ విద్యుత్ అంతరాయం కలుగు ప్రదేశాలు నూనెవారిపల్లి రోడ్, భవాని నగర్, ఎగుగడ్డ , కొలిమి వీధి, వినాయక నగర్, రసూల్ నగర్ ,లక్ష్మీ నగర్, వైయస్సార్ నగర్, విద్యుత్ నగర్, రాజునగర్, రాజు స్కూల్ ఏరియా, నలందస్కూల్ఏరియాప్రభావితంచేస్తుం దన్నారు. కావున వినియోగదారులు విద్యుత్ అధికారులకుసహకరించాలని తెలియజేశారు.

# వెంగమాపురానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలి



## వెంగమాంబ పురం ప్రజలు ఎంఆర్ఓకి వినతి

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం తాహసిల్దార్ కార్యాలయం నందు కొండూరు పంచాయతీ వెంగమాపురం గ్రామం ప్రజలకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని ప్రజలుయూత్ కలిసి ఎమ్మార్వో అమరేశ్వరి కి అర్జీ ఇవ్వడం జరిగింది. పెద్దల కాలం నుండి ఒకచోట గాజుపూస దహన సంస్కరణలకు స్థలం వాడుకుంటుండగా కొంతమంది ఆక్రమణకు గురవుతున్నదని ఎమ్మార్వోకితెలియజేయడంజరిగింది. దానికి వెంటనే సర్వే నిర్వహించి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వారు తెలియజేయడం జరిగింది. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. వెంగమాంబపురం రెవిన్యూ పరిధిలో ఉన్న ఎక్కడ కూడా డికెట్ స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని ఉన్నదంతా అన్యాక్రాంతంలో అవడం ద్వారా స్మశాన వాటిక దాన సంస్కరణలకు ఎక్కడ కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని పెద్దల కాలంను చూస్తున్నటువంటి స్థలాన్ని కూడా కొంతమంది ఆక్రమణ గురి చేస్తున్నారని వారు ఎమ్మార్వో అమరేశ్వరి గారికి తెలియజేయడం జరిగింది. తక్షణమే స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. వినతి పత్రం ఇస్తున్న వెంగమాంబపురం ప్రజలు మలిసెట్టి నారాయణ, మహేష్, నరసింహ, సుబ్బరాయుడు, సుబ్బ నరసయ్య, రామయ్య, హరి, సుబ్రహ్మణ్యం, తదితరులు ప్రజలు, యూత్ పాల్గొన్నారు.

# గాలి వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** నిన్న కురిసిన గాలివానతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో గాలివాన ప్రభావంతో నష్టపోయిన పంటలను మంగళవారం రంగారెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి దినము కురిసిన అకాల గాలివాన దెబ్బకు దశాబ్దాల మామిడి చెట్లు నేలకొరిగాయని టన్నులలో మామిడి కాయలు రాలిపోయాయని రైతుకు అపార నష్టాన్ని కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వర్షాలు సక్రమంగా కురువక రైతాంగం మామిడి తోటల ను బిడ్డలను పెంచుకున్నట్లు పెంచుకు న్నారని అలాంటి చెట్లు వేర్లతో సహా నేలకు ఒరిగి పోయిన మామిడి చెట్లనుచూసి రైతులు బిడ్డలను పోగొట్టుకున్న తల్లిదండ్రుల రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు బోర్ల కింద సాగుచేసిన పొద్దు తిరుగుడు వరి పంటలు నేలమట్టం అయ్యాయని, మండలంలోని వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు రైతులకుసబ్సిడీ ఇన్సూరెన్స్ అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంటల బీమా అన్నదాత సుఖీభవ వెంటనే మంజూరు చేసి రైతులకు ఖాతాలో జమ చేసి నష్టపోయిన రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆయన వెంట రైతు సంఘం నాయకులు షబ్బీర్ భాష, శివారెడ్డి,లక్ష్మిరెడ్డి,కిరణ్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్,మదన, యువరాజు రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఏఐకేఎస్ జాతీయ మహాసభలు

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం నాగపట్నం నగరంలో ఏప్రిల్ 15 తేదీన రైతు సంఘం 30వ జాతీయ మహా సభలను అతుల్ కుమార్ అంజన్ సమావేశ భవనంలో కేరళ భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) శాసనసభ్యులు, కేరళ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు ప్రసాద్ ప్రారంభించడం జరిగిందన్నారు. జాతీయ మహాసభలలో జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) పార్టీ తరపున ఎన్నికైన నాగపట్నం పార్లమెంట్ సభ్యులు వై. సెల్వరాజ్, తమిళనాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిపన్నీర్ సెల్వం మాట్లాడడం జరిగింది. మహాసభల వేదిక పైన రైతు సంఘం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజీవ్ క్షీరసాగర్( మహారాష్ట్ర) , రావుల వెంకయ్య( ఆంధ్రప్రదేశ్) , ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమును గడగడ లాడించిన ప్రముఖ రైతు ఉద్యమ నేత రాకేష్ తికాయత్, పతాక ఆవిష్కరణ చేసినరైతుసంఘంసీనియర్జాతీయ నాయకులుతారాసింగ్‌సిద్దు, రైతు సంఘం జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్, సిపిఐ రాజ్యసభ సభ్యులు, రైతు సంఘం జాతీయ కార్యదర్శి సి.పి.సంతోష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ఈశ్వరయ్య, కనగాలవెంకటవరప్రసాద్, గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, కార్యనిర్వహక అధ్యక్షులు కాటమయ్య ఆ సీనులు కావడం జరిగింది. ఈ జాతీయ మహాసభకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, జిల్లా అధ్యక్షులు ఎం. వి. సుబ్బారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుమనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిలుముగారి పెద్ద పుల్లయ్య, పి. చంద్రశేఖర్ రెడ్డిలతోపాటుఆంధ్రప్రదేశ్ నుండి 60 మంది ప్రతినిధులు, భారతదేశంలోని 25 రాష్ట్రాల నుండి 1000 మంది ప్రతినిధులు మూడు రోజులుపాటు జరుగు రైతు సంఘం జాతీయ మహాసభకుహాజరు కావడం జరిగిందన్నారు.

# అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– అగ్నిమాపకశాఖ అధికారి జి.శివప్ప సూచనలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదనపల్లె అగ్నిమాపకశాఖ అధికారి జి.శివప్ప పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం మదనపల్లి ఫైర్ స్టేషన్ నుండి చిత్తూరు బస్టాండ్ సర్కిల్,నిమ్మనపల్లి సర్కిల్,ఎన్.వి.ఆర్ లేఅవుట్,మోతీ నగర్ వరకు కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం డీఎస్పీ మహేంద్ర ప్రారంభించడం జరిగిందని, ఈనెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు కొనసాగుతాయన్నారు. అదేవిధంగా మోతీ నగర్ నందు ప్రజలకి మరియు శివ టాయ్స్ అపార్ట్మెంట్లో ప్రజలకి అగ్నిమాపక నివారణ ఎల్పిజి సిలిండర్ల ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు,ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్,వంట నూనెల ప్రమాదం,స్మోక్ ఎగ్జాస్ట్,సేఫ్టీ ఎస్కేప్ గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన ప్రజలు తగుజాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు సంభవించినా 101/ 08577 222101లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వేసవిలో అగ్ని ప్రమాదాలని నివారించడానికి అగ్నిమాపక శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** విఆర్ఏ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి చొరవచూపాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు అనుబంధం రైల్వే కోడూరు మండల నాయకత్వం కోడూరు తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేవలం రూ 10 వేల ఐదు వందలతో బ్రతకలేక విఆర్ ఏ ల కుటుంబాలు చాలా అవస్థలు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 70 శాతం అటెండర్, వాచ్ మెన్ రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ పోస్టుల ఖాళీగా వున్నాయని తక్షణమే ప్రభుత్వం అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి విఆర్ఏ లు నిర్వహించే న్యాయమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2047 విజన్ ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామంటున్నారు. కాని విఆర్ఏ ల జీవితాల గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడటంలేదని ఆయన విమర్శించారు. గత 8 ఏళ్ళుగా విఆర్ఏల జీతాలు పెరగక కుటుంబాలు చాలీ చాలని జీతాలతో, వీఆర్ఏల కుటుంబంలో ఎక్కువ ఉండేవారు అనేకమంది పస్తులతో బతుకుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో వైసిపి పాలనలో విఆర్ఏ ల కరువుభత్యం ఎత్తివేసి తీరని అన్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తే తెలంగాణాలో అమలవుతున్న విధిగా పేస్కేల్ జీతాలు చెల్లించి విఆర్ఏ ల కుటుంబాలకు భరోసా కల్పిస్తారని ఆశించిన విఆర్ఏ ఆశలను నీరుగార్చిందని అన్నారు. ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న విఆర్ఏ లకు వయోభారం పెరుగుతుంది తప్పా ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దశాబ్దాల తరబడి పనిచేస్తున్న నామినీలను విఆర్ఏలుగా గుర్తించకపోవడం అన్యాయమని ఆయన తెలిపారు. మే ఆఖరిలోపు సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని లేనియెడల దశలవారీ పోరాటాలకు పూనుకోవాల్సి వస్తుందని, అవసరమైతే కలిసి వచ్చేసంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాపిత నిరవధిక సమ్మెకు సిద్ధంఅవుతామని ఆయనప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచి డిఎని జీతంలో కలపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పేస్కేల్ జీతాలు, నిబంధనలకు విరుద్ధంగా విధించిన నైట్ డ్యూటీలు, ఇసుక ర్యాంపులు, డ్యూటీలు రద్దు చేయాలని డిఎని జీతంలో కలపాలని, విఆర్ఓ, అటెండర్, రికార్డు అసిస్టెంట్, వాచ్‌మెన్, డ్రైవర్ ఖాళీ పోస్టులలో అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని నామినీలను విఆర్ఏలుగా గుర్తించాలనే డిమాండ్ చేశారు. గౌరవ వేతనం వచ్చే జీతం కూడా రెండున్నర నెలల నుండి స్థానికంగా ఇవ్వలేదని, ఎమ్మార్వో దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. ఇంతవరకు నా దృష్టికి రాలేదని, ఆ సమస్య పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో, సిఐటియు, కోశాధికారి, కరతోటి హరి నారాయణ, వీఆర్ఏ సంఘం, అధ్యక్షురాలు రేవతి, వర్కింగ్ ప్రెసిడెంట్, కుమార్, నాగరాజు, బలరాం, శంకరమ్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు చిలకవారిపల్లెలో కొవ్వొత్తులతో ఘననివాళి

– హాజరైన బహుజన సేన నాయకులు రూపక్ నాయక్, భాను ప్రకాష్ వర్ల




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం రాత్రి చిలకవారిపల్లి నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 130వ జయంతిని పురస్కరించుకొని సమసమాజ స్థాపనకై దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ చేసిన కృషిని గుర్తుచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు రూపక్ నాయక్, భాను ప్రకాష్ వర్లలు మాట్లాడుతూ భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ సంఘసంస్కర్త, ప్రజాతంత్రవాద భారత రాజ్యాంగ నిర్మాతగా డా. అంబేద్కర్ చరిత్రలో స్థిరపడి పొయినా ఈ భహుముఖ ప్రజ్ఞాపాటవాల గురించి చర్చ నడవలేదన్నారు. భారతీయ ద్రవ్యం, ఆర్థిక సమస్యలపై ఏర్పడ్డ రాయల్ కమిషన్ అంబేడ్కర్ వ్రాసిన రూపాయి సమస్యలు, పుట్టుక, పరిష్కారం అన్న గ్రంథంతో తీవ్రంగా ప్రభావితమైందన్నారు. 1934లో భారత రిజర్వు బ్యాంకు చట్టం వచ్చిందన్నారు. అంబేద్కర్ న్యాయశాఖ మంత్రికాక ముందే మహిళా ఉద్ధరణ కోసం పని ప్రారంభించారన్నారు. స్వాతంత్ర్యానికి ముందే మంత్రివర్గంలో చేరమని డా. అంబేద్కర్‌ను నెహ్రూ ఆహ్వానిచారని, ఆ నాటి హిందూ చట్టం గురించి ఉన్న వేర్వేరు వ్యాఖ్యానాలను క్రోడీకరించి ఒకే చట్టాన్ని దేశం ముందుంచే క్రమంలో డా. అంబేద్కర్ హిందూస్మృతిని ప్రతిపాదించారన్నారు. ఆయన జీవించి ఉండగానే ఆయన ప్రతిపాదించిన సంస్కరణల్లో అనేకం ఆయన ప్రతిపా దించిన రూపంలో కాకపోయినా వివిధ భాగాలుగా చట్టరూపం తీసుకోవటం సంతోషకరమని ప్రకటించారు. అంబేద్కర్ అందరివాడు, యుగపురుషుడు, భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా నాయకులు కొమ్ము హరి బాబు, రాఘవేంద్ర యాదవ్, క్రిస్టియన్ నాయకులు మిథున్, నవీన్, సొట్ట రెడ్డి శేఖర్, గ్రామస్తులు రామచంద్ర, గంగులప్ప, అంజి, భాస్కర్, ఆనంద్, నరేంద్ర, చైతన్య, భార్గవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** దేశానికి రాజ్యాంగాన్ని సమకూర్చి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నాయకులు నినదించారు. మంగళవారం జూనియర్ కాలేజీ గ్రౌండ్లో అంబేద్కర్ జయంతి కార్యక్రమం మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి ఆర్థిక సహాయంతో బీసీ నాయకుడు మాదారపు చంద్రశేఖర్, దళిత నాయకుడు సలాది రాజశేఖర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదే విధంగా విద్యార్థులకు కనుగొండ శేఖర్ రెడ్డి చేతుల మీదుగా పలకలు, నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం ద్వారా దశ దిశ చూపించడంతోపాటు అన్ని వర్గాల ప్రజల సౌభ్రాతృత్వం, సమానత్వం, అంటరానితనం నిర్మూలనకు చేసిన కృషి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచినట్లు చెప్పారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మణి, మహేష్, మ్యూజికల్ శివ, పోర్డు నరసింహులు, అంగన్వాడి టీచర్ ఉమాదేవి, పీర్ల మాబు, దళిత నాయకుడు రెడ్డప్ప, తుకారం, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20న..ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆయుష్ ఫారంపర్య వైద్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య అవగాహన చికిత్స శిబిరం ఏప్రిల్ 20న ములకలచెరువులోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా మంగళవారం నాడు సంఘం ప్రెసిడెంట్ ఎన్ఎస్. ఎండి. ముక్తియార్, వైస్ ప్రెసిడెంట్ షరీఫుద్దీన్ మరియు సంఘం సభ్యులు శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ శిబిరంలో అనేక అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు ఇంటిలో సాధారణంగా వాడే వంట ఔషధాల ద్వారా ఆరోగ్య సంరక్షణ గురించిన అవగాహన కల్పిస్తారు. ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించబడతా యన్నారు స్త్రీలకు ప్రత్యే కంగా స్త్రీ వైద్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ స్టేట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి. భాను ప్రకాష్ మరియు ప్రముఖ వైద్యులు హాజరుకానున్నారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యానికి మేలు చూసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ట్రెజరర్ రౌషన్ జమీర్, సుభహాన్, సాదిక్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కోసం మహిళల ఆందోళన

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** రేషన్ బియ్యం అందలేదని గ్రామ సచివాలయం వద్ద మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని మాధవరం-1 ఎస్.కె నగర్ గ్రామం మహిళలు ప్రతినెలా అందించే రేషన్ బియ్యం అందలేదని మంగళవారం గ్రామ సచివాలయం,2 నందు మహిళలు ఆందోళన వ్యక్తం చేసి సమస్యను పరిష్కరించాలని స్థానిక వీఆర్వో రజిని దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలు మాట్లాడుతూ రేషన్ షాప్-15 నందు మాకు అందవలసిన రేషన్ బియ్యం సక్రమంగా అందక కిరాణా షాపుల్లో బియ్యం కొనుగోలు చేసుకుంటున్నామన్నారు. మా గ్రామంలో ఎస్.కే. నగర్, బంగారు పేట రేషన్ లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందలేదని సమస్య పరిష్కారం చేయాలని ఆందోళన చేయడంతో స్థానిక వీఆర్వో రేషన్ బియ్యం అందిస్తామనిచెప్పడంవిడ్డూరంగా ఉందన్నారు. ఆందోళన చేస్తే తప్ప రేషన్ ఇచ్చే పరిస్థితుల్లోలేరనిఆప్రాంతమహిళలు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు.



# సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు చేయించుకోవాలి



**కలికిరి మేజర్ న్యూస్ :** సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు ఎస్. టి. కాలనీ లోని ప్రజలు అందరు చేయించుకోవాలని మేడి కుర్తి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ కావ్య గంధ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎస్. టి. కాలనీ లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పించి కరత్రాలు పంపిణీ చెసారు. ఈ వ్యాధి వారస్వతంగా వచ్చే ఎర్ర రక్తకణము ల వ్యాధి. ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి జన్యుపరంగా పిల్లలకు వస్తుంది. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి లక్షణాలు "రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడంలో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భ ధారణ సమయంలో సమస్యలు, అవయవ వైపల్యం, పెరుగుదల సమస్యలు". ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క చుక్క రక్తం తో పరీక్ష చేసుకోవచ్చు. సున్నా నుండి 40సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐతే హైడ్రాక్సీ యూరియా మాత్రలతో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అవసరం ఐతే రక్తం ఎక్కించాల్సి వస్తుంది. వ్యాధి యొక్క స్థాయిని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనంతరం డెంగీ, మలేరియా, టి. బి, వడ దెబ్బ, లెప్రసీ, పౌష్టికాహారం పై కూడా అవగాహన కల్పించి ప్రజల చేత నినాదాలు చేస్తూ ప్లేకార్డ్స్ ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ కావ్య గంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఎమ్. ఎల్. హెచ్. పి. సైరాబాను, ఏ.ఎన్ఎమ్ రమాదేవి, ఆశా కార్యకర్తలు అరుణ, ధనలక్ష్మి, అంగన్వాడీకార్యకర్తతిరుమలమ్మ, 104సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# హై స్కూల్ పూర్వ విద్యార్థులు కార్తీక్‌కు సహాయం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంబంధించినటువంటి పూర్వ విద్యా ర్థులు కేకే వడ్డిపల్లి కాలనీకి చెందినటువంటి కార్తీక్ ఇటీవల విద్యుత్తు ప్రమాదానికి గురై రెండు చేతులు పోగొట్టుకున్నాడు. పూర్వపుపదవతరగతి జడ్పీహెచ ఎస్ చిట్వేలి పాఠశాలలో అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 బి2005 బ్యాచ్కు చెందిన చదివినటువంటి విద్యార్థులు కార్తీక్ కి తమ వంతు సహా యంగా



5000 రూపాయలు అందించడం9 జరిగింది .ఇందుకుగానుకార్తీక్‌కి సహాయం చేసినటువంటి పదవ తరగతి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశాడు .అలాగే ఈ విధంగా ఈ అమౌంట్ రావడానికి కారుకులైనటువంటి పదో తరగతి లక్ష్మీదేవి ,ఆత్మ రెడ్డి, చంద్రశేఖర్, కోటి, రవీంద్ర,ఇంకావిదేశాల్లో కొంతమంది విద్యార్థులు న్నారు అందరూ కలిసి ఈ అమౌంట్ ని రాబట్టారు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగేకార్తీక్ త్వరగా కోలుకోవాలని పదవ తరగతి గ్రూప్ సభ్యులందరూ ఆ దేవుని మనసారా కోరుకున్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కలికిరి మేజర్‌న్యూస్:** ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ తిరుపతి సౌజన్యంతో మంగళవారం షాదీ మహల్ లో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరము విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడినది. పెన్షనర్ పితామహుడు దివంగత నకార చిత్రపటానికి స్థానిక సి ఐ రెడ్డి శేఖర్ రెడ్డి అసోసియేషన్ అధ్యక్షతన గౌరవాధ్యక్షులు డాక్టర్ వై ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ వేంపల్లి అబ్దుల్ ఖాదర్, కంటి వైద్యశిబిరం సమన్వయకర్త,స్టేట్ సంఘం కార్యదర్శి సి సురేంద్రరెడ్డి, బి జయరాం, పి మస్తాన్‌నివాళి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ ఖాదర్,డాక్టర్ ఆదినారాయణ రెడ్డి, సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ పెన్షనర్స్ సంఘం గత నాలుగైదు సంవత్సరాలుగా నిస్వార్థ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, వృద్ధాప్యంలో కన్న బిడ్డల నిరా దరణకు నోచుకోని తల్లిదండ్రుల సేవలకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. కంటి రోగులు 105 మంది హాజరైనారు. వారిలో కంటి ఆపరేషన్ కు 60 మంది ఎన్నికయ్యారు. ఆస్తమాలజిస్ట్ బి నాగార్జున, ఏ వాణి విష్ణు డాక్టర్లతో పాటు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సంఘ సభ్యులు ఎన్ కృష్ణారెడ్డి, నారాయణ మూర్తి,కాంతమ్మ, నారాయణరెడ్డి, సరోజమ్మ, బీవీ రమణ, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న డాక్టర్ రాటకొండ గురుప్రసాద్

- పుట్టినరోజు వేళ కొనియాడిన ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**

పట్టణంలోని జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం రాటకొండ గురుప్రసాద్ పుట్టినరోజుని పురస్కరించుకొని విజయ భారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,బిజెపి నాయకులు బర్నేపల్లి రవి కుమార్,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,సాయి శేఖర్ రెడ్డి,బీవైఎస్ పునీత్ తదితరులు ఆయ నను శాలువాలతో సత్కరించి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్ఞానాంబిక ఇంటర్మీడియట్,డిగ్రీ కళాశాలల ద్వారా వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఉజ్వల భవిష్యత్తుకు రాటకొండ గురుప్రసాద్ బాటలు వేస్తున్నారని కొని యాడారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులను సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా రూపొందిస్తున్న గొప్ప సంస్థ జ్ఞానాంబిక అని కితాబునిచ్చారు.ఆ భగవంతుడు రాటకొండ గురు ప్రసాదుకు మరింత సేవలు అందించే శక్తిని ప్రసాదిం చాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పద వులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ గురు ప్రసాద్ మాట్లా డుతూ తనపై అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, శ్రేయోబి ,లాషులు,విద్యార్థులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా నన్నారు.అందరి ఆదరాభిమానాలు ఇలాగే ఇకమీదట కొనసాగాలని కోరుకున్నారు.




# చెర్లోపల్లి లో నిరుపేద ఇంట్లో సరస్వతీ పుత్రిక

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చెర్లోపల్లి గ్రామంలో సాదాసీదా పనులు చేసుకుంటూ కష్టపడి తమ కుమార్తెను ఎలాగైనా చదివించాలనే లక్ష్యంతో రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించగా తండ్రి కష్టాన్ని తల్లి కష్టాన్ని చూసిన ఆ బిడ్డ ఎలాగైనా కష్టపడి చదవాలి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అని సంకల్పించి ప్రభుత్వ బాలికల కళాశాల( హై స్కూల్ ప్లస్ )అయినప్పటికీ కష్టపడి చదివి ఆ కళాశాలలో మొదటి మార్కులు సాధించడం జరిగింది అమ్మాయి తల్లిదండ్రులుఉద్దాల ఈశ్వరమ్మ సుబ్బయ్యలు కూలి పని చేసుకుంటూ ఆడపిల్ల అయినా కూడా తమ పిల్లలు చదవాలి అనే సంకల్పం వారిలో బలంగా ఉండేది ఇలాంటి నిరుపేద ఇంట్లో కచ్చితంగా సరస్వతీ పుత్రికలు ఉంటారు అలాంటి వారికి సమాజ సేవకులు స్వచ్ఛంద సంస్థలు చేయూతనిస్తే ఖచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తారు రాజంపేట ప్రభుత్వ బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఉద్దాల పెంచలమ్మ500/375 మార్కులు సాధించి కళాశాలకు మరియు చెర్లోపల్లి గ్రామానికి



మంచి పేరు తేవడం జరిగింది ఆ గ్రామంలోని వారి బంధువులు గ్రామస్తులు సంతోషం ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ ప్రైవేటు కళాశాలలతో పాటు ప్రభుత్వ కళాశాలలో కూడా దీటుగా ఫలితాలు సాధించి ముందుకు పోయినప్పుడే ప్రభుత్వం ఖర్చు పెడుతున్నా ప్రతి రూపాయికి విలువ ఉంటుంది ప్రభుత్వ కాలేజీ లో కూడా మంచి మార్కులు సాధిస్తారు